# నవ తరంగాలు

నిజం కోసం నిరంతర యుద్ధం

WWW.NAVATARANGALU.COM

దిన పత్రిక

గురువారం 13 -8-2021 హైదరాబాద్ వరంగల్ నల్గొండ సం పుటి : 1 సంచిక : 19 పేజీలు : 8 వెల : 5


పంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన వార్త. మరోసారి అందరినీ అప్రమత్తం చేసిన విషయం. మనం చేస్తున్న తప్పులనూ, ఇప్పటికైనా చేయాల్సిన మన కర్తవ్యాన్నీ గుర్తు చేసిన సుదీర్ఘమైన శాస్త్ర నివేదిక. 'వాతావరణ మార్పులపై ఏర్పాటైన అంతర్ ప్రభుత్వ సభ్యమండలి' (ఐపీసీసీ) విడుదల చేసిన 6వ అంచనా నివేదిక (ఎఆర్)ను అభివర్ణించాలంటే ఇలాంటి మాటలెన్నో.'



బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్

## టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్



నవ తరంగాలు , హుజూరాబాద్

ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన ఉద్యమ నిప్పుకణం అతడు..తెలంగాణ కోసం పోరాటంలో ముండ్ల కంచెలను, బాష్పవాయు గోళాలను, పోలీసు కేసులను ఎదుర్కొన్న యువకిశోరం అతడు..యూనివర్సిటీ కంచెల్నిదాటి.. 650 కిలోమీటర్లు కాలినకడకన పాదయాత్ర చేసి.. ఊరూరుకు ఉద్యమ చైతన్యాన్ని మోసుకెళ్లిన విద్యార్థి నేత అతడు..ఎత్తినజెండాదించనివ్యక్తిత్వం కట్టుబడి.. గులాబీ జెండాను గుండెకు హత్తుకున్న గెల్లు శ్రీనివాస్.. విద్యార్థి పోరాటాలను తన నాయకత్వంలో పదునెక్కించాడు.వణికిపోయేవారంటే.. ఆకార్యాచరణశక్తికికారణమైనవారిలో గెల్లు శ్రీనివాస్ ఒకరు.రాజకీయ నేపథ్యమున్న కుటుం బంలో పుట్టి పెరిగిన శ్రీనివాస్‌కు స్వతహాగా నాయకత్వలక్షణాలు పుష్కలం.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన మరింత రాటుదేలాడు. తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన కేసీఆర్.. రాష్ట్ర ఆవిర్భావంతర్వాతకూడాఅనేకమంది ఉస్మానియా విద్యార్థి వీరులను రాజకీయ యవనికపైకి తీసుకొచ్చారు. ఎందరోసామాన్యులనునాయకులుగా మార్చారు.

హుజురాబాద్ ఉపఎ న్నికల్లో టీఆ ర్ఎస్ పార్టీ ఎవరిని తన అభ్యర్థిగా ప్రకటిస్తుందోనని అన్ని వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తూ వచ్చాయి. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేరు ముఖ్యమంత్రి కేసీఆర్ రారు చేయడంతో ఉద్యమ అభిమానుల్లోఆనందానికిఅవధుల్లేవు.

వృద్ధాప్య పింఛన్ల అర్హత వయసును 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి సంబంధించి ఇంతవరకు విధివిధానాలే ఖరారు కాలేదు. కానీ, హుజూరాబాద్‌లో కొత్త అర్హత వయసుతో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మహిళా సంఘాలకు ఇప్పిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలపై చెల్లించాల్సిన వడ్డీ బకాయిలను ప్రభుత్వం మూడేళ్లుగా విడుదల చేయడంలేదు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం అన్ని మండలాల్లోని మహిళా సంఘాలకు ఈ బకాయిలను విడుదల చేసింది.

పింఛన్ల అర్హత వయసు
57 ఏళ్ల నిబంధన వర్తింపు
దరఖాస్తు చేసుకోవాలంటూ
అధికారుల ప్రచారం!
మహిళా సంఘాల
రుణాలకు వడ్డీ బకాయిలు



## అంతటా బంద్..
# వారికే బంధు!

నవ తరంగాలు , హుజూరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులస్వీకరణపైజూన్9నుంచి ప్రభుత్వం నిషేధం విధించింది. కానీ, హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రం దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇందుకోసం ఆ నియోజకవర్గంపరిధిలోని మీసేవకేంద్రాలకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డీ) శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా అందించింది. ఆసరా పింఛన్లకోసం రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా చేసుకున్న దరఖాస్తులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. హుజూ రాబాద్ నియోజకవర్గం నుంచి వచ్చిన 2వేలకు పైగా దరఖా స్తులను మాత్రం వెం టనే ఆమోదిస్తూ పింఛన్లు మం జూరు చేశారు.ఇలా.. రాష్ట్రంలోని ఇతర అన్ని నియోజకవర్గాల్లోనూ పెండింగ్‌లో ఉన్న పథకాలు.. ఉప ఎన్నిక జరగనున్న హుజూరాబాద్‌లో మాత్రంచకచకాఅమలవుతున్నాయి. నిధులువేగంగామంజూరవుతున్నాయి. ఈ నియోజకవర్గంపై వరాల వాన కురిపిస్తున్న సీఎం కేసీఆర్.. ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కూడా పైలట్ ప్రాజెక్టు పేరుతో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు.వాటికికొనసాగింపుగా.. పెండింగ్‌లో ఉన్న పలు పథకాల అమలును తిరిగి

వివరాలు 8లో

## కరోనాను మించిన ముప్పు!




## కొలువులకు రాచబాట..




## ఆశగా ఆకాశంవైపు..




## కత్తులు దొరకవా.. నాలుకలు కోయలేమా?



నవ తరంగాలు ,హైదరాబాద్:

ప్రజాప్రతినిధులుగా ఉన్న టీఆర్ఎస్ నేతలునోటికొచ్చినట్లుమాట్లాడుతున్నారని గాంధీభవన్‌లో టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికు మార్‌తో కలసి ఆయన విలేక రులతో మాట్లాడారు. తాము లేవనెత్తిన సమస్యలపై దృష్టి పెట్టకుండా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఎదురుదాడికి దిగడం సరైంది కాదన్నారు. నాలుకలు కోస్తామని టీఆర్ఎస్ నేతలు అంటు న్నారని, మాకు కత్తులు దొరకవా.. మేం నాలుకలు కోయలేమా? అని శ్రవణ్ ప్రశ్నించారు.



## దళితబంధుచైర్మన్‌గా..
# మోత్కుపల్లి..!

నవ తరంగాలు ,హైదరాబాద్:

హుజూరాబాద్ ఉప ఎన్నికలో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న సీఎం కె. చంద్రశేఖర్‌రావు రోజుకో వ్యూహాన్ని తెరమీదకు తెస్తున్నారు. దళితబంధు పథకం, ఇతర పార్టీల నుంచి చేరికలు, అభ్యర్థి ఖరారుపై కసరత్తు పూర్తిచేసిన కేసీఆర్.. రాజకీయ నిర్ణయాల్లో మరింత వేగం పెంచాలనినిర్ణయించారు. రాష్ట్రంలో ఇటీవల దూకుడు పెంచిన జాతీయ పార్టీలకు కళ్లెం వేయడం, తెరమీదకు కొత్తగా వస్తున్న రాజకీయ శక్తులకు చెక్ పెట్టడం లక్ష్యంగా సరికొత్త అస్త్రాలపై దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా 'దళితబంధు' పథకానికి వీలైనంత త్వరగా చట్టబద్ధత కల్పించి, దానికి

వివరాలు 8లో

# బడి గంట మోగింది

విద్యాసంస్థల రీ ఓపెనింగ్.. కరోనా కేసులు
తగ్గుముఖం పట్టాయ్ థర్డ్ వేవ్ ఇప్పట్లో వచ్చే పరిస్థితి కూడా లేదు
కరోనా జాగ్రత్తలు పాటిస్తూవిద్యాసంస్థలు తెరుచుకోవచ్చు



నవ తరంగాలు ,హైదరాబాద్:

విద్యా సంస్థలన్నీ తెరిచేందుకు, ప్రత్యక్ష బోధన నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ పచ్చజెండా ఊపింది. కరోనా కేసులు తగ్గుముఖం పట్టినందున నిరభ్యంతరంగా పాఠశాలలు, కాలేజీలు తెరుచుకోవచ్చని విద్యాశాఖకు సూచించింది. థర్డ్ వేవ్ ఇప్పట్లో వచ్చే పరిస్థితి కూడా లేదని స్పష్టం చేసింది. కరోనా జాగ్రత్తలు పాటిస్తూ విద్యా సంస్థలు తెరవాలని సూచించింది.

విద్యా సంస్థలు తెరిస్తే తప్పేముంది... సినిమా హాళ్లకు అనుమతి ఇచ్చినప్పుడు విద్యా సంస్థలను తెరిస్తే తప్పేముందని వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. రాజకీయ నేతల యాత్రలు, భారీ సభలు, సమావేశాలు కొనసాగుతున్నాయని, వాటికి లేని నిబంధనలు స్కూళ్లకు వర్తింపజేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాదిన్నరగా కాలేజీలకు వెళ్లకపోవడం వల్ల విద్యార్థుల్లో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. అంతేకాదు ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి ప్రమోషన్ విధానం నష్టం చేకూర్చుతుంది. ఇది విద్యార్థుల భవితవ్యాన్నిదెబ్బతీస్తుంది. ఇవన్నీదృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు తెరవాలని సూచించినట్లు వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి.విద్యాశాఖ తర్జనభర్జనలు విద్యా వైద్య, ఆరోగ్యశాఖ స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో ఈఅంశంపైవిద్యాశాఖవర్గాలు తర్జన భర్జనలు పడుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు ఈనెల 15 నుంచి ప్రత్యక్ష తరగతులు నిర్వహించాలని నిర్ణయించాయి.




## వినాయక నిమజ్జనానికి అనుమతివ్వొద్దు: హైకోర్టు

హైదరాబాద్:కరోనా మూడో దశ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాలతోపాటు ఇతర పర్వది నాల సందర్భంగా జనం గుమిగూడ కుండా చర్యలు తీసుకోవాలనిహైకోర్టుసూచించింది.

## కేసీఆర్ కుటుంబమే బాగుపడింది




# ముహూర్తాలే ముహూర్తాలు!!



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెళ్లిళ్ల సందడి షురూ కానుంది. శ్రావణ మాసం ప్రారంభమవడంతో పాటు శుభకార్యాల నిర్వహణకు ప్రజలు సిద్ధమవుతున్నారు. కరోనా మహమ్మారి కార ణంగా సుమారు ఐదు నెలలుగా వివాహాది శుభకార్యాలు వాయిదా పడుతూ వచ్చాయి. ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడం, శ్రావణమాసం కావడంతో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అంతేకాకుండా ఏడాదిన్న రగా కరోనా వల్ల అన్నిరంగాలు ఇబ్బందులకు గురయ్యాయి. అనేక వివాహాది శుభకార్యాలు నిలిచిపోయాయి. కరోనా తగ్గుముఖం పట్టడంతో కల్యాణ మండపాలు కళ కళ లాడనున్నాయి.

- నవ తరంగాలు ,నల్లగొండ

Nava Tharangalu - Warangal edition page 1 - 2026-09-08 - Old

Downloaded 2026-09-10 05:36 IST